క్లుప్తంగా

ఏకపక్ష నిర్ణయం సరికాదు



మహబూబాబాద్: సీఎం కేసీఆర్ మానుకోట మున్సిపాలిటీకి కేటాయించిన రూ.50కోట్ల విషయంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఏక పక్ష నిర్ణయం సరికాదని మున్సిపల్‌ఫ్లోర్ లీడర్లు బి.అజయ్ సారథిరెడ్డి, సూర్నపు సోమయ్య, బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎడ్ల వేణుమాదవ్, కాంగ్రెస్ కౌన్సిలర్ పోతురాజు అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు భూక్య శ్రీను జగన్, విజయమ్మ, వెంకన్న, నీరజారెడ్డి ధర్మన్న, హరిసింగ్, కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

త్వరగా పూర్తి చేయాలి

పెద్దవంగర: మన ఊరు–మనబడి తొలివిడుత పాఠశాలల్లో చేపట్టిన పనులను ఈ నెలాఖరు పూర్తిచేయాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 15,16,17 తేదీల్లో జరిగే సీఎం కప్ ఆటల పోటీలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ బాబు, ఏఈ అశోక్, సర్పంచ్‌లు వెనుకదాసుల లక్ష్మి, శ్రీనువాస్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

పరిహారం అందించాలి

కేసముద్రం: అకాలవర్షాలతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలంటూ మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు శివారపు శ్రీధర్ మాట్లాడుతూ.. ఎకరానికిగాను రూ.25వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సంఘం మండల కార్యదర్శి అంజయ్య, నాగమల్లు, హత్తిరాం పాల్గొన్నారు.

తండాలో తాగునీటి సమస్య

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని సాలార్‌తండా తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగుకుమార్, రేషపల్లి నవీన్ డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట సాలార్ తండావాసులు ఆందోళన చేశారు. చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, కమిషన్ టి.ప్రసన్నరాణికి వినతిపత్రం అందజేశారు. కాగా వారు వెంటనే స్పందించి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసినట్లు తెలిపారు. సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథి రెడ్డి, తండావాసులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

చిన్నగూడూరు: గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికులకు కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్ అన్నారు. మంగళవారం సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకన్న, ఉపాధ్యక్షులు బాబు, కార్యదర్శి అర్జున్, కార్మికులు గోపి, మంగ్య ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నెహ్రూసెంటర్: అత్యవసర సేవలందించే 102 అమ్మఒడి వాహనాల పైలట్ (డ్రైవర్) పోస్టులకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పి.శివకుమార్ మంగళవారం తెలిపారు. పదో తరగతి పాసై 23నుంచి 35 సంవత్సరాల వారు అర్హులన్నారు. ఎల్ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, కనీసం 3సంవత్సరాల డ్రైవింగ్ అనుభవం ఉండాలన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 11వ తేదీన హనుమకొండ ఉమ్మడి కలెక్టరేట్‌లో సంబంధిత జిల్లా కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వివరాలకు 91007 99166, 99894 58588 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఇంటర్‌లో 'మోడల్' విద్యార్థుల ప్రతిభ



జె.సుధ, 985 | డీఎస్.సుష్మిత 981 | వి.అప్రిత, 981 | బి.ధరణి, 979 | లక్ష్మి ప్రసన్న, 977 | మనోజ్‌కుమార్, 971 | బి.మోతీలాల్ 969 | బి.భార్గవి, 964 | మాధురి, 963



బి.శ్రీరాం, 960 | చిత్తలూరి టాబు, 957 | ఏ.కోటేష్, 951 | భూక్య సురేష్, 948 | టి.లహరి, 946 | డి.హిందు, 934 | వెంకటేష్, 929 | ఎన్.త్రిష, 922 | అశ్రిత, 411

డోర్నకల్: చిలుకోడు శివారు మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. మొదటి సంవత్సరంలో 68 శాతం, ద్వితీయ సంవత్సరంలో 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. తండా గణేష్‌సాయి 989/1000(బైపీసీ), మోతీలాల్ 969(ఎంపీసీ) మార్కులు సాధించారు. మైనారిటీ గురుకుల పాఠశాలలో ఎంపీడబ్ల్యూ వి.అప్రిత 981, ఎండీ జువేరియా, కె.ఝాన్సీ 978 మార్కుల చొప్పున సాధించారు. మొదటి సంవత్సరం విద్యార్థిని ఎండీ.హాఫీఫా 488, కె.అంజలి 486 మార్కులు సాధించారు. కస్తూర్బా పాఠశాలకు చెందిన ఎంపీహెచ్‌డబ్ల్యూ చందన, స్రవంతి 962 మార్కుల చొప్పున సాధించారు.

నర్సింహులపేట: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ టాపర్‌గా చిత్తలూరి టాబు 957 మార్కులు సాధించారు. భూక్య రంగన్న 945 (సీఈసీ) మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ అనంద్‌బాబు తెలిపారు.

బయ్యారం: బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ విభాగంలో ఎల్.మనోజ్‌కుమార్ 971 మార్కులు, బైపీసీలో బాల్యాతండాకు చెందిన ఏ.కోటేష్ 951 మార్కులు సాధించి ద్వితీయస్థానం సాధించారు.

కురవి: కురవి ఏకవల్య మోడల్ రెసిడెన్షియల్ గురుకులంలో ఇంటర్ ద్వితీయ బైపీసీలో స్వాతి(974), డి.నిఖిత(973), బి.వర్ష(965) మార్కులు సాధించారు. ద్వితీయ ఎంపీసీలో జె.సుధ(985), బి.మమత(981), ఎం.శిరీష(976) మార్కులు సాధించారు. సీరోలు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కాలేజీలో బైపీసీలో జి.అమీష(982), ఇ.నవ్య(978), బి.మానస(977), ద్వితీయ ఎంపీసీ విభాగంలో డీఎస్ సుష్మిత(981), టి.మంజు(977), జి.త్రివేణి(977) మార్కులు సాధించారు. ద్వితీయ ఎంపీసీలో విద్యకు(966), రాహుల్(965), బైపీసీ ద్వితీయలో పవిత్ర(979), దివ్య(975) మార్కులు సాధించారు.

మరిపెడ: మరిపెడ మోడల్ స్కూల్‌లో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను వి. సోనిశ్రీ 457మార్కులు సాధించింది, బైపీసీలో 440కి బిందు 392మార్కులు సాధించింది. సీఈసీలో 500లకు భాస్కర్ 468మార్కులు, ద్వితీయ సంవత్సరంలో ఎల్. ప్రిన్స్ 977, బైపీసీలో మనీషా 966, సీఈసీలో నగేష్ 943మార్కులు సాధించారు.

నెల్లికుదురు: మండలంలోని మోడల్ స్కూల్ టాపర్లుగా ఎంపీసీలో 977 మార్కులతో మొదటి స్థానంలో సుంకరి లక్ష్మి ప్రసన్న, 964 మార్కులతో బండి భార్గవి సెకండ్ టాపర్‌గా, 961 మార్కులతో తెప్ప మనోజ్ మూడో టాపర్‌గా నిలిచారు. మొదటి సంవత్సరంలో 460 మార్కులతో జనిగల శ్రావణి, మార్క మేఘన 457, బొరాజు సాహితి 450 మార్కులు సాధించి టాపర్లు నిలిచారు.

గార్ల: గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీలో టి.లహరి 946 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలువగా, ఎన్.త్రిష 922 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానం దక్కించుకుంది.

గూడూరు: మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో బాషబోయిన ధరణి 979 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని, బీపీసీలో భూక్య



రాజేశ్వరీ, 968 | స్రవంతి(481), శ్రావణి(462) (కవలలు)

శ్రీరాం 960, మొదటి సంవత్సరం బీపీసీలో ఉప్పునూతల రుచిత 432, ఎంపీసీలో ఉప్పునూతల రవళి 427, సీఈసీలో సంపంగి రాజశేఖర్ 428 మార్కులతో మంచి ఫలితాలు సాధించినట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ గాదెగోని సుమన్ పేర్కొన్నారు.

కొత్తగూడ: ఇంటర్ ఫలితాల్లో కొత్తగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భుక్య సురేష్ 948 (ఎంపీసీ) మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలవగా, బైపీసీ దామెర హిందు 934 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది.

తొర్రూరు రూరల్: మండలంలోని గుర్తూరు మోడల్ స్కూల్‌కు చెందిన ప్రథమ సంవత్సరం బైపీసీలో అశ్రిత 411, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వెంకటేష్ 929 మార్కులు సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ సునీత తెలిపారు.

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థిని మాధురి(సీఈసీ) 963 మార్కులు, రమ్య(సీఈసీ) 962 మార్కులు, నవ్య(హెచ్ఈసీ)923 మార్కులు, భవాని(హెచ్ఈసీ) 912 మార్కులు సాధించారు. కవలలైన ఎం.స్రవంతి(సీఈసీ)481 మార్కులు, ఎం.శ్రావణి(సీఈసీ) 462లు మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అదే విధంగా ఇద్దరు ఫస్టియర్‌కు చెందిన అశ్విని(హెచ్ఈసీ) 384 మార్కులు, రాజేశ్వరి(హెచ్ఈసీ) 379 మార్కులు సాధించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

తొర్రూరు: ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన యార్వ రిబ్కా ఇంటర్ సెకండియర్ బైపీసీలో 977 మార్కులు, వాసుదేవ బైపీసీలో 921 మార్కులు సాధించారు. సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఎం.హిమబిందు ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో 965 మార్కులు సాధించగా, సీహెచ్. సౌజన్య 961, బైపీసీలో జి. ఉషశ్రీ 962 మార్కులు సాధించింది.

కేసముద్రం: మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన బోడ రాజేశ్వరి(ఎంపీసీ)968, బోడ బిందు(బైపీసీ) 968/1000 మార్కులు, శ్రావణి(ఎంపీసీ)410 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్ తెలిపారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకోవాలి

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- రోడ్ స్వీపింగ్ వాహనం ప్రారంభం



రోడ్డు స్వీపింగ్ వాహనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్: రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకోవాలని, అభివృద్ధికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే బానోత్‌శంకర్‌నాయక్ అన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.50లక్షలతో కొనుగోలు చేసిన రోడ్డు స్వీపింగ్ వాహనంను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుందరీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని రోడ్లు శుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వాహనం కొనుగోలు చేశామన్నారు. మున్సిపాలిటీ కార్యాలయం వెళ్లే దారిలో అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభంతోపాటు ఆర్‌యూబీ రేలింగ్‌ను తొలగించాలని అధికారులను ఆదేశించడంతో పాటు వెంటనే విద్యుత్ శాఖ అధికారులను పిలిపించి వెంటనే ఆ పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కమిషనర్ టి.ప్రసన్నరాణి, డీఈ ఉపేందర్, ఏఈ సురేష్, ఫ్లోర్ లీడర్లు అజయ్‌సారథిరెడ్డి, సోమయ్య, జనార్దన్, పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం..

మహబూబాబాద్ రూరల్: ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులు నష్టపోకుండా ఆదుకుంటామని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో ఎమ్మెల్యే మంగళవారం పర్యటించి కొనుగోళ్లు ఎలా జరుగుతున్నాయని పరిశీలించారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని డీఎంఓ వెంకటరెడ్డితో ఫోన్లో మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి.ఫరీద్, మార్కెట్ వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్, యాళ్ల మురళీధర్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

పరామర్శ..

పట్టణంలోని శిఖార్ ఖాన గడ్డకు చెందిన ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్ కడుదుల జనార్దన్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకుని వారి స్వగృహానికి వెళ్లి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గ్రామ దేవతకు పూజలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి గ్రామంలో బొడ్రాయి వేడుకల్లో మంగళవారం పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని పూజలు చేశారు. సర్పంచ్ సంద వీరన్న, పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్, నాయకులు మురళి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ యాస వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వందపడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తాం



పోస్టుమార్టం గదిని ప్రారంభిస్తున్న మంత్రి

తొర్రూరు: తొర్రూరు ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తామని, దానికి సంబంధించిన ఉత్తర్వులు అతిత్వరలో వెలువడనున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో రూ.12లక్షలతో నిర్మించిన పోస్టుమార్టం గదిని మంత్రి ప్రారంభించారు. ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట రూ.20లక్షలతో నిర్మించనున్న ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ కేంద్రంగా, మున్సిపాలిటీగా, వ్యాపార, విద్యా కేంద్రంగా మారిన తొర్రూరులో 100 పడకల ఆస్పత్రిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అంగీకారం తెలిపారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటు



మాట్లాడుతున్న దార్ల శివరాజ్

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ ప్రభుత్వం ఏర్పడుతుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరగాంధీ సెంటర్‌లో మంగళవారం జిల్లా బీఎస్పీ నాయకులు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దార్ల శివరాజ్ మాట్లాడుతూ.. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ భరోసా సభలో పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి, బీఎస్పీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర సీఎంగా అభ్యర్థిగా ప్రకటించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ విజయ్‌కాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న, ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి ఉపేందర్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్, కార్యదర్శి దార ప్రసాద్‌రావు, జిల్లా కోశధికారి లక్ష్మణ్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగరాజ్, ప్రధాన కార్యదర్శి శ్రావన్, కార్యరద్శ సీత సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె



నెహ్రూసెంటర్: దీక్షలో పాల్గొన్న వీఓఏలు

నెహ్రూసెంటర్: వీఓఏల సమస్యలు పరిష్కరించి కనీస వేతనం అమలు చేయాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా 23వ రోజు మంగళవారం పీవైఎల్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. వీఓఏలు కృష్ణవేణి, రోజా, రమేష్ పాల్గొన్నారు.

గార్ల: వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వీఓఏలు ఎండలో ప్రదర్శన నిర్వహించి ఐకేపీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏపీఎం సత్యానారాయణకు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసరావు, వీఓఏలు వినోద, స్వాతి, ఉమ, జ్యోతి, మనోహర్, రమ పాల్గొన్నారు.

బయ్యారం: వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ ఏపీఎంకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉపేందర్, మండల కన్వీనర్ వెంకన్న, వసంత, సునీత పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీపై చర్య తీసుకోవాలి



ధర్నా నిర్వహిస్తున్న మహిళలు

డోర్నకల్: రెజ్లర్లను ఇబ్బందులకు గురి చేస్తున్న బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత మాట్లాడుతూ.. రేజర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని రేజర్లకు న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు. లేని పక్షంలో నిరసన ఉధృతం చేస్తామను. కార్యక్రమంలో ప్రమీల, చంద్రమ్మ, సుజాత, ఉప్పలమ్మ, మల్లీశ్వరి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కార్డియాలజిస్టులను నియమించాలి

మహబూబాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా ఆస్పత్రుల్లో కార్డియాలజిస్టు డాక్టర్ల నియామకం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు మంగళవారం స్పీడ్ పోస్ట్ ద్వారా సీఎం కేసీఆర్‌కు లేఖ పంపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోవిడ్ తర్వాత ప్రస్తుతం గుండెపోటు చాలా మంది మరణిస్తున్నారని, ఆ మరణాలను అరికట్టేందుకు కార్డియాలజిస్ట్‌ల నియామకం చేయాలని డిమాండ్ చేశారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కేసముద్రం: మండలంలోని కల్వల, అన్నారం, కోరుకొండపల్లి గ్రామాల్లో కేసముద్రం పీఏసీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, సర్పంచ్ గంట సంజీవరెడ్డి, సీఈఓ వెంకటాచలం, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మోసం చేస్తోంది..

నెల్లికుదురు: మహిళా సంఘాల మహిళలను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేస్తుందని సీఐటీయూ మండల కార్యదర్శి ఇస్సంపెల్లి సైదులు ఆరోపించారు. వారికి రావల్సిన అభయ హస్తం డబ్బులపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మహిళలతో మయూరి మండల సమాఖ్య కార్యాలయంలో ఎంపీఎం వరదయ్యకు మంగళవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఐకేపీ వీఓఏలు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

దంతాలపల్లి: ఆస్పత్రిలో నాణ్యతా ప్రమాణాలు పాటించి వైద్యం చేయాలని కేంద్ర క్వాలిటీ కంట్రోల్ బృందం సభ్యురాలు డాక్టర్ వలార్మతి అన్నారు. మండల కేంద్రంలోగల ప్రజావైద్యశాలను వారు పరిశీలించారు. కార్యక్రమంలో బృందం సభ్యులు డాక్టర్ కాడం సంజయ్‌రాంరావు, సభ్యులు శ్రీకాంత్, బాబునాయక్, వైద్యాధికారి చైతన్య, నందనదేవి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

దంతాలపల్లి: మండలకేంద్రంలో గల జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో ఈనెల 15,16,17వ తేదీలలో నిర్వహించే సీఎం కప్ పోటీలో క్రీడాకారులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఉమ తెలిపారు.

కొనసాగుతున్న నిరసన

మహబూబాబాద్: జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలని జేపీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ డిమాండ్ చేశారు. అంబేడ్కర్ సెంటర్‌లో మంగళవారం సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో ఉమేష్, వినోద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

మహబూబాబాద్ రూరల్: వ్యవసాయ మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న, జిల్లా నాయకుడు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

బొడ్రాయి వేడుకల ఖర్చంతా భరిస్తా

కురవి: మండల కేంద్రంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన, ముత్యాలమ్మ, పోతురాజుల విగ్రహాల ప్రతిష్ఠాపన ఖర్చంతా భరిస్తానని పురోహితుడు బుక్కా వీరన్న మంగళవారం ప్రకటించారు.

మద్యం షాపు ఎదుట ఆందోళన

గూడూరు: ప్రభుత్వం తగ్గించిన ధరలకు మద్యం ఎందుకు అమ్మడంలేదంటూ గూడూరు మండలం గుండెంగ గ్రామంలోని అఖిల్ వైన్స్ ఎదుట సోమవారం రాత్రి మద్యం ప్రియులు ఆందోళన చేపట్టారు. ఈవిషయమై షాపు యజమానికి, మద్యం ప్రియులకు నడుమ వాగ్వివాదం జరిగింది. షాపు యజమాని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై ఎక్సైజ్ సీఐ భిక్షపతిని అడగ్గా ప్రభుత్వం ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించిన మాట వాస్తవమేనని, కానీ కొత్త రేట్ల మద్యం ఇంకా షాపులకు రాలేదన్నారు.

రాజ్యాంగ గ్రంథం ఉచితంగా అందించాలి

కేసముద్రం: భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించాలంటూ మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధర్మసమాజ్ పార్టీ(డీఎస్‌పీ) ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. నాగరాజు, రవికుమార్, వినయ్, సుమంత్, బన్ని పాల్గొన్నారు.

ధాన్యం త్వరగా తరలించాలి

దంతాలపల్లి: మండలంలో ధాన్యం త్వరగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కలెక్టర్‌ను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో కలెక్టర్ శశాంక పర్యటన సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈవిషయంపై స్పందించిన కలెక్టర్ రైతులను ఆదుకునేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, ఆర్డీఓ రమేష్, మండల రైతుసమన్వయసమితి కోఆర్డినేటర్ మల్లారెడ్డి, చైర్మన్ రాము, తహసీల్దార్ శివాని, ఎంపీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

ఉమర్ హత్య కేసు నిందితుల అరెస్ట్

మహబూబాబాద్ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామంలో శనివారం రాత్రి ఉమర్ అనే యువకుడిని హత్య చేసిన కన్నతల్లి ఆశ, సోదరి అప్రాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మహబూబాబాద్ రూరల్ సీఐ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమర్ రోజు తాగి ఇంటికి వచ్చి ఇంట్లో తల్లితో రోజు గొడవ పడేవాడని, ఆదివారం రాత్రి కూడా తప్పతాగి ఇంటికి వచ్చి ఇంట్లో తల్లి ఆశ, సోదరి అప్రాలతో గొడవ పడి సోదరిని మెడలు పట్టి చంపబోయాడని పేర్కొన్నారు. ఆసమయంలో పెనుగులాట జరిగి ఇంట్లోని వస్తువులన్నీ చిందరవందర అయ్యాయని తెలిపారు. అర్ధరాత్రి సమయంలో తల్లి, సోదరి ఇద్దరు కలిసి రోకలిబండతో ఉమర్‌ని చంపి ఇంటిముందు పడుకోబెట్టారని, ఏమి తెలియనట్లు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి అనుమానితులైన తల్లి, సోదరిని అదుపులో తీసుకొని విచారించగా వారు జరిగిన సంఘటనపై తమకు చెప్పారన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎర్రబోడు కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ నాగుల అయోధ్య అనే వ్యక్తి అదృశ్యమైన సంఘటనలో అతడి భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టౌన్ ఎస్సై విజయరాంకుమార్ మంగళవారం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నర్సింహులపేట: బైక్ అదుపుతప్పి కిందపడడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొమ్ములవంచ శివారులో మంగళవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. నెల్లికుదురు మండలం చిన్ననాగారం శివారు మిట్యాతండాకు చెందిన బానోత్ సోమన్న(35) పనుల నిమిత్తం నర్సింహులపేటకు వచ్చి బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో కొమ్ములవంచ శివారులో అతివేగం వల్ల బైక్ అదుపుతప్పి కింద పడడంతో అతడి తలకు బలమైన గాయమైంది. చికిత్స నిమిత్తం 108వాహనంలో మానుకోట జిల్లా ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రికి వెళ్లే సరికే సోమన్న మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

తొర్రూరు రూరల్: మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన ఎర్రం సంజీవ అనే యువకుడు మంగళవారం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పనులను ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో వరంగల్–ఖమ్మం జాతీయ రహదారి దాటుతుండగా తొర్రూరు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో సంజీవ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తొర్రూరులోని ఓ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

పిడుగుపాటుతో రైతు మృతి

బయ్యారం: మండలంలోని జనార్దనపురం(గొల్లగూడెం) గ్రామానికి చెందిన చేవెళ్లి వెంకన్న(52) వ్యవసాయ పొలంలో మామిడిచెట్టు వద్దకు కాపలా కోసం వెల్లాడు. ఉరుములు, మెరుపులతో చిరుజల్లు కురవటంతో చెట్టు కిందికి వెళ్లిన సమయంలో పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లాడ్జీలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

కురవి: మండల కేంద్రంలో అనధికారంగా లాడ్జీలను నిర్వహిస్తుండగా మంగళవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం లాడ్జీలపై మూకుమ్మడిగా దాడులు నిర్వహించారు. లాడ్జీల్లో సుమారు పది జంటల వరకు దొరికాయి. దొరికిన జంటలను టాస్క్‌ఫోర్స్ అధికారులు కురవి పోలీసులకు అప్పగించారు. ఆరుగురు మహిళలు, నలుగురు పురుషులు, ఒక లాడ్జీ ఓనర్‌పై కేసు నమోదు అయినట్లు కురవి పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో పశువులు మృతి

గార్ల: మండలంలోని మర్రిగూడెం పంచాయతీ మూడుతండాలో మంగళవారం రైతులు వీరన్న, మంగీలాల్, వెంకటేష్‌లకు చెందిన ఒక ఆవు, రెండు దూడలను మేతకు వదిలారు. పొలాల్లో విద్యుత్ తీగలు తెగి కిందపడిపోయాయి. వాటిని తాకడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాయి వాటి విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని రైతులు పేర్కొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

మరిపెడ రూరల్: మండలంలోని బాల్యతండా, సోమ్లతండా ఆయా గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండోవిడత కంటి వెలుగు శిబిరాలను జెడ్పీటీసీ తేజావత్ శారదతో కలిసి ఎంపీపీ గుగులోతు అరుణ మంగళవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సభ్యులు జర్పుల కాలునాయక్, సర్పంచులు జర్పుల స్వాతి, భూక్య కృష్ణ, ఎంపీటీసీ జిక్కనారాయణ, లలితసిరి, పీఏసీఎస్ డైరెక్టర్ హరినాయక్, కార్యదర్శి విక్రమ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు పాప, వీఓఏ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: కార్పొరేట్ కళాశాలల్లో 2023–24 విద్యాసంవత్సరంలో ఫస్టియర్‌లో ప్రవేశానికి అర్హులైన ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సన్యాసయ్య మంగళవారం తెలిపారు. ఈ నెల 9నుంచి 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఈపాస్.తెలంగాణ.గౌట్.ఇన్ అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ నెల 18న ఎంపికైన వారికి కళాశాలలను కేటాయిస్తామని తెలిపారు. వివరాలకు 95739 04205 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

టీఎస్పీ ఎంఎంఎస్ వెబ్ పోర్టల్ ప్రారంభం

మహబూబాబాద్: వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ భృతి కోసం టీఎస్పీ ఎంఎంఎస్ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించినట్లు డీడబ్ల్యూఓ వరలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆర్డీఓ కొమురయ్యతో కలిసి డీడబ్ల్యూఓ ప్రారంభించారు. డీడబ్ల్యూఓ మాట్లాడుతూ.. వయోవృద్ధులు తమకు కావాల్సిన పోషణ భృతి కోసం వెబ్‌పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగభవాని, అధికారులు వినోద్, వెంకన్న పాల్గొన్నారు.